# ఇదేం పరీక్ష



హైదరాబాద్, న్యూస్‌లైన్:

భయపడ్డంతా అయింది. డాక్టర్ కావాలనే ఆకాంక్షతో వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశానికి సన్నద్ధమవుతున్న విద్యార్థులపై సర్కారు 'నీట్'గా నీళ్లు చల్లింది! వైద్యవిద్యలో ప్రవేశానికి దేశవ్యాప్తంగా ఉమ్మడిగా నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(ఎన్ఈఈటీ-నీట్) నిర్వహించాలన్న భారత వైద్య మండలి (ఎంసీఐ) నిర్ణయానికి మౌనంగా తలూపేసింది! దీనిపై విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, బోధకులు, కాలేజీ యాజమాన్యాలు కొంతకాలంగా వ్యక్తం చేస్తున్న సందేహాలను, భయాందోళనలను పూర్తిగా పెడచెవిన పెట్టింది. 2012 మే 13న ఇతర రాష్ట్రాలతో పాటు మన విద్యార్థులూ నీట్ పరీక్ష రాయాల్సిన పరిస్థితిని తెచ్చిపెట్టింది. అందుకోసం ఎంసీఐ నిర్దేశించిన సెంట్రల్ సిలబస్ (సీబీఎస్ఈ) ఇంటర్, ఎంసెట్ ఉమ్మడి సిలబస్ కన్నా ఏకంగా 50 శాతం ఎక్కువంటూ కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలే గగ్గోలు పెడుతున్నాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అదీగాక ఆ

పుస్తకాలు ఇప్పుడు తేలిగ్గా మార్కెట్లో దొరికే పరిస్థితి కూడా లేదు! ఇదంతా తలచుకుని ఇంగ్లిష్ మీడియం విద్యార్థులే భయాందోళనలకు గురవుతున్నారు. ఇక తెలుగు మీడియ
బాధ ఎవరితో చెప్పుకోవాలో కూడా అర్థం కావడం లేదు! మరో నాలుగు నెల
పరీక్షలున్న నేపథ్యంలో అంత అదనపు సిలబస్‌ను విద్యార్థులెలా పూర్తి చేయ
ణ్ సర్కారుకు మాత్రం ఇవేమీ పట్టడం లేదు. ఈసారి నుంచి నీట్ రాసి
మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి గురువారం కుండబద్దలు కొట్టారు.
తేమిటని ప్రశ్నించినా, మన చేతుల్లో ఏమీ లేదంటూ తేలిగ్గా
రు! రాష్ట్ర విద్యార్థుల కోసం ప్రశ్నపత్రాన్ని తెలుగులో తయ
కేంద్ర ఆరోగ్య మంత్రి ఆజాద్ ఉదారంగా ముక్తాయించారు. అది కూడా... 'నీ

09-03-2011 Sakshi